కొనసాగుతున్న ప్రజాపాలన


డొంకేశ్వర్ మండలం మారంపల్లిలో..


బాల్కొండ మండల కేంద్రంలో..


వర్ని మండలం కూనిపూర్‌లో దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎంపీడీవో బషీరుద్దీన్

వర్ని/డొంకేశ్వర్/బాల్కొండ/బోధన్‌టౌన్/వర్ని(చందూర్)/బోధన్/మాక్లూర్/పెర్కిట్/నందిపేట్ : ఆరు గ్యారంటీల అమలులో భాగంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కొనసాగుతున్నది. అధికారులు ప్రత్యేక సభలను ఏర్పాటు దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. దరఖాస్తుదారులు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేశారు. వర్ని మండలం కూనిపూర్, జలాల్‌పూర్, సైదిపూర్‌లో ఎంపీడీవో బషీరుద్దీన్ దరఖాస్తులను స్వీకరించారు. డొంకేశ్వర్ మండలం మారంపల్లి, గంగాసరంలో దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను ఆర్డీవో వినోద్‌కుమార్ పరిశీలించారు. బాల్కొండ మండలం చిట్టాపూర్‌లో ప్రత్యేకాధికారి రఘురామరాజు దరఖాస్తులను స్వీకరించారు. బోధన్ పట్టణంలోని 26, 27,28,29,30 వార్డుల్లో నిర్వహించిన ప్రజాపాలనను మున్సిపల్ చైర్‌పర్సన్ తూము పద్మాశరత్‌రెడ్డి పరిశీలించారు. చందూర్, బోధన్ మండలం సాలూరలో ప్రత్యేకాధికారులు సింహాచలం, కృష్ణవేణి, ఆలూర్ మండలకేంద్రంతోపాటు దేగాంలో, నందిపేట్ మండలం తల్వేద, ఐలాపూర్‌లో ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి వినయ్‌రెడ్డి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను పరిశీలించారు. మాక్లూర్ మండలం వెంకటాపూర్‌లో తహసీల్దార్ షబ్బీర్ దరఖాస్తులను స్వీకరించారు.


మారంపల్లిలో మాట్లాడుతున్న ఆర్డీవో వినోద్‌కుమార్


చందూర్‌లో సూచనలిస్తున్న ప్రత్యేకాధికారి సింహాచలం


సాలూరలో మాట్లాడుతున్న ప్రత్యేకాధికారిణి కృష్ణవేణి


తల్వేదలో కాంగ్రెస్ నాయకుడు వినయ్‌రెడ్డి..

విద్య, వైద్యం అందించడమే లక్ష్యం

● ఎమ్మెల్యే పైడి రాకేశ్‌రెడ్డి

నందిపేట్ (ఆర్మూర్): సామాన్యుడికి విద్య, వైద్యం అందుబాటులోకి తీసుకురావడమే తన ప్రథమ కర్తవ్యమని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేశ్‌రెడ్డి అన్నారు. నందిపేటలోని ఆర్టీసీ డిపో స్థలంతోపాటు జిల్లా పరిషత్ హైస్కూల్, మోడల్ స్కూల్ కస్తూర్బా గాంధీ పాఠశాలను బుధవారం ఆయన పరిశీలించారు స్థానిక ప్రజాప్రతినిధులు, స్థానిక అధికారులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నందిపేట్‌లో ఆర్టీసీ డిపో కోసం ప్రజలు ఇచ్చిన కోట్లాది రూపాయల విలువైన స్థలంలో డిపో ఏర్పాటు కాకపోగా.. పూర్తిగా దుర్వినియోగమైందని, దీనిని క్రీడా ప్రాంగణానికి ఉపయోగపడేలా తయారు చేస్తామన్నారు. ఆర్టీసీ డిపోకు కేటాయించిన స్థలాన్ని క్లీన్ చేసి గేటుకు తాళం వేయాలని ఆదేశించారు. బస్టాండ్ సమీపంలోని మటన్ మార్కెట్ స్థలం గ్రామ పంచాయతీకి సంబంధించిందని, ఇందులో వీడీసీ జోక్యం చేసుకోకూడదని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో ఎక్కడి సమస్యలు అక్కడే తిష్ట వేశాయని, ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలుకు దీటుగా తీర్చిదిద్దుతానని అన్నారు. దశలవారీగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాన ని అన్నారు. ఆయనవెంట సర్పంచ్ సాంబారు వాణి తిరుపతి, ఎంపీటీసీ పెయింటర్ రాజు, వార్డు సభ్యులు మన్సూర్ భూమేశ్, బీజేపీ మండల అధ్యక్షుడు భూతం సాయిరెడ్డి, ఆరె గంగాధర్, వీరేశం, విపుల్‌రావు, ఆరుట్ల రమేశ్, గడ్డం చిన్నారెడ్డి, దమ్మాయి సుధాకర్, నాగుల భోజన్న, పంచరెడ్డి ఎర్రన్న, వడ్ల భోజన్న, నాగ తారక్, శేఖర్‌రెడ్డి, గంధం గంగాధర్, పటేళ్ల రాజు, అబ్బి గంగారెడ్డి, లక్కంపల్లి భూమేశ్, చిన్నయ్య, నవీన్‌పటేల్, తల్వేద గంగాధర్ తదితరులున్నారు.


ప్రభుత్వ పాఠశాలలో సమస్యలను తెలుసుకుంటున్న ఎమ్మెల్యే పైడి రాకేశ్‌రెడ్డి

ఉన్నతాధికారులకు న్యూఇయర్ శుభాకాంక్షలు


టీఎస్ఎన్‌పీడీసీఎల్ డీఈఈ హరిందర్‌నాయక్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న యూనియన్ నాయకులు

ఆర్మూర్‌టౌన్: మీ సేవ యూనియన్ నాయకులు బుధవారం జిల్లా కేంద్రంలో కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతును కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో యూనియన్ నాయకులు షాహిద్, క్లవిన్, మీర శ్రావణ్, రవి, దేవేందర్ తదితరులున్నారు. టీఎస్ఎన్‌పీడీసీఎల్ డీఈఈ హరిచంద్ర నాయక్‌కు 327 యూనియన్ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. డివిజన్ అధ్యక్షుడు సల్ల శ్రీనివాస్‌యాదవ్, కార్యదర్శులు చందర్‌నాయక్, అనిల్, ప్రభాకర్ పాల్గొన్నారు.


కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న మీ సేవ యూనియన్ నాయకులు

క్లుప్తంగా

రంగోత్సవ్‌లో విద్యార్థుల ప్రతిభ



మోర్తాడ్: అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన రంగోత్సవ్‌లో మోర్తాడ్ ఎలాలవాడ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు పాల్గొని ప్రతిభ కనబరిచారు. రంగోత్సవ్ సెలబ్రేషన్స్ ముంబై వారు నిర్వహించిన పోటీల్లో విద్యార్థులు వైష్ణవి, అద్నాన్, మధుమిత, వర్షిత, సహర్షిని ఐదు స్వర్ణ పతకాలను, అబ్బాస్, శ్రీకాంత్, మధుశ్రీ కాంస్య పతకాలు, విశ్వ, ఆదిత్యలు రజత పతకాలను గెలుచుకున్నారని ప్రధానోపాధ్యాయుడు దండు గంగాధర్ తెలిపారు. విద్యార్థులకు పతకాలతోపాటు సర్టిఫికెట్లను అందజేసి వారిని అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శైలజ, సరోజాదేవి, ఆర్ట్ ఉపాధ్యాయుడు రామ్మూర్తి పాల్గొన్నారు.

వార్షికోత్సవానికి ముస్తాబైన ఆలయం



బాల్కొండ: ముప్కాల్ మండల కేంద్రంలోని శివసాయి ఆలయం 11వ వార్షికోత్సవానికి ముస్తాబైంది. ఆలయాన్ని రంగురంగుల విద్యుత్‌దీపాలతో అలంకరించారు. ఆలయ ప్రాంగణంలో మహిమగల పడిలేచిన మర్రిచెట్టు ఉంది. వార్షికోత్సవంలో భాగంగా గురువారం నుంచి 108తో సాయి సచ్చరిత్ర పారాయణం చేయనున్నట్లు భక్తులు తెలిపారు. నిత్యాన్నదానం ఉంటుందన్నారు.

ఆర్మూర్ ఆర్టీసీ డీఎంగా ఆంజనేయులు



ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ ఆర్టీసీ డిపో మేనేజర్‌గా బి ఆంజనేయులు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇది వరకు డీఎంగా విధులు నిర్వహించిన శ్రీనివాస్ పదవీ విరమణ పొందగా, ఆయన స్థానంలో కాచిగూడ డిపో నుంచి ఆంజనేయులు బదిలీపై వచ్చారు.

క్రీడా పరికరాల పంపిణీ



కమ్మర్‌పల్లి: మండలంలోని హాసాకొత్తూర్‌లోని యువకులకు, విద్యార్థులకు ప్రభుత్వం అందించిన క్రీడా పరికరాలను సర్పంచ్ ఏనుగు పద్మ బుధవారం పంపిణీ చేశారు. వాలీబాల్స్, డంబెల్స్, దుస్తులు తదితర క్రీడా సామగ్రిని గ్రామపంచాయతీ కార్యాలయంలో యువకులకు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఏనుగు రాజేశ్వర్, హెచ్‌ఎం డీఎల్ఎస్ చారి, ఉపాధ్యాయులు కృష్ణకుమార్, వార్డు సభ్యులు కుందేటి శ్రీను, మహేందర్‌గౌడ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

క్రమశిక్షణతో మెలగాలి



ఆర్మూర్‌టౌన్: విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని, అనుమతి లేకుండా హాస్టల్‌నుంచి బయటికి వెళ్లకూడదని ఎంఈవో రాజగంగారాం సూచించారు. పట్టణంలోని గురుకుల పాఠశాలను మంగళవారం రాత్రి ఆయన ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాల ప్రహరీని సరిచేయించాలని ప్రిన్సిపల్ దుర్గారెడ్డికి సూచించారు. నైట్ వాచ్‌మెన్‌లు సక్రమంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. ఆయనవెంట ఉపాధ్యాయులు సతీశ్, వార్డెన్ సురేశ్ ఉన్నారు.

బాధితులకు పరామర్శ



మాక్లూర్: మండలంలోని కల్లెడితోపాటు పలు గ్రామాలకు చెందిన బాధితులను కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకర్గ ఇన్‌చార్జి పొద్దుటూరి వినయ్‌రెడ్డి బుధవారం పరామర్శించారు. ఆయన వెంట స్థానిక కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్‌రావు, గంగాధర్‌గౌడ్, బి దయాకర్ రావు, రవిప్రకాశ్, జైల్‌సింగ్, పుప్పాల చిన్నా, మైనార్టీ నాయకుడ ఆరీఫ్ తదితరులున్నారు.

పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి

కమ్మర్‌పల్లి: పోడు భూముల్లో సాగు చేసుకుంటున్న గిరిజనులందరికీ వెంటనే పట్టాలివ్వాలని అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు సారా సురేశ్ డిమాండ్ చేశారు. మండలంలోని దమ్మన్నపేటలో అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం సర్వసభ్య సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత టీఆర్ఎస్ ప్రభుత్వం అనేకసార్లు పోడు పట్టాలిస్తామని హామీ ఇచ్చి నెరవేర్చలేదని విమర్శించారు. గిరిజనులకు నామమాత్రంగా పట్టాలిచ్చి దళిత, బీసీ, మైనార్టీ పేదలు సాగు చేసుకుంటున్నప్పటికీ వారికి పట్టాలు ఇవ్వకుండా అటవీశాఖ అధికారులు అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సాగులో ఉన్న ప్రతి ఒక్కరికీ పట్టా ఇవ్వాలని నూతన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మండల కార్యదర్శి అశోక్ పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న సారా సురేశ్

గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు

రెంజల్(బోధన్): మండలంలోని దూపల్లిలో గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. 24 గ్రామ దేవతలకు ప్రత్యేకంగా ఆలయాలను నిర్మించి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలను బుధవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. డప్పు చప్పుళ్లు, పోతరాజుల విన్యాసాలు, వేదపండితుల మంత్రోచ్చారణలతో గ్రామం మార్మోగింది. గ్రామస్తులందరికీ అన్నదానం చేశారు. మూడు రోజులపాటు యజ్ఞం, కుంకుమార్చనలు, ప్రత్యేక పూజాకార్యక్రమాలను నిర్వహించారు. మంగళవారం నిర్వహించిన కార్యక్రమాలకు నందిపేట పలుగుగుట్ట మంగిరాములు మహరాజ్ హాజరయ్యారు. సర్పంచ్ సాయారెడ్డి, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు లింగంయాదవ్, దేవేందర్, నాగరాజు, పోశెట్టి, గోపాల్‌రెడ్డి, అజయ్, హరీశ్, గంగారెడ్డితో పాటు గ్రామపెద్దలు, కుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.


పూజలో పాల్గొన్న గ్రామస్తులు

విప్లవకారులు ఏకం కావాలి

బోధన్: దేశ పరిస్థితులు మారిన నేపథ్యంలో విప్లవకారులు ఏకం కావాలని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా డివిజన్ సహాయ కార్యదర్శి బి మల్లేశ్ అన్నారు. పట్టణంలో బుధవారం నిర్వహించిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. మూడు విప్లవ కమ్యూనిస్టు పార్టీలైన సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా, సీపీఐ(ఎంఎల్)ఆర్ఐ, పీసీసీ సీపీఐ(ఎంఎల్) మధ్య గత ఆరునెలలుగా ఐక్యతా చర్చలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఇందులో భాగంగా ఈ ఏడాది మార్చి 3 నుంచి 5 వరకు ఖమ్మం జిల్లా కేంద్రంలో ఐక్యతా మహాసభలను నిర్వహించనున్నట్లు తెలిపారు. విప్లవకారులు కాలం చెల్లిన పాత విధానాలను అవలంబించడంతో ప్రజలకు దూరమవుతున్నారన్నారు. పాలక ప్రభుత్వాలు సంక్షేమ పథకాల పేరుతో ప్రజలను మోసం చేస్తున్నాయని ఆరోపించారు. నాయకులు పడాల శంకర్, నాగమణి, రెహానా బేగం, గంగయ్య, బాలయ్య పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ప్రజాపంథా నాయకుడు మల్లేశ్

అయోధ్య అక్షింతల శోభాయాత్ర


నందిపేట్‌లో అక్షింతలను అందజేస్తున్న నాయకులు

రెంజల్/నందిపేట్/బాల్కొండ: అయోధ్య శ్రీరాములవారి అక్షింతల శోభయాత్రను రెంజల్ మండల కేంద్రంతోపాటు దూపల్లి, బోర్గాం, మెండోరా మండలం కొడిచర్లలో బుధవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అక్షింతల కలశానికి మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. జైశ్రీరామ్ నినాదాలు గ్రామాలు మార్మోగాయి. నందిపేటలో బీజేపీ నాయకులు ఇంటింటికీ అక్షింతలను పంపిణీ చేశారు. రెంజల్‌లో బోధన్ రూరల్ సీఐ శ్రీనివాస్ రాజ్ పర్యవేక్షణలో రెంజల్ ఎస్సై ఉదయ్‌కుమార్ బందోబస్తు ఏర్పాటు చేశారు.


మెండోరా మండలం కోడిచర్లలో శోభాయాత్ర..

ఆదర్శనీయం.. సావిత్రీబాయి జీవితం


ఆర్మూర్‌లో నివాళులర్పిస్తున్న నాయకులు

సాక్షి నెట్‌వర్క్ : మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీబాయి పూలే జయంతిని ఆయా సంఘాల ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహిళా విద్య కోసం సావిత్రీబాయి ఎంతో కృషి చేశారని, ఆమె జీవితం అందరికీ ఆదర్శప్రాయమని కొనియాడారు. కళాశాలలు, పాఠశాలల్లో సావిత్రీబాయి చిత్రపటాలకు నివాళులర్పించారు.


మోర్తాడ్ మండలం పాలెంలో..


ముప్కాల్ మండలం రెంజర్లలో..


సాలూర మండలం ఖాజాపూర్‌లో..

శిలాఫలకం ఆవిష్కరణ



బోధన్‌టౌన్(బోధన్): సావిత్రీ బాయి పూలే జయంతి సందర్భంగా బుధవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్మటీచర్స్ యూనియన్ శిలాఫలకాన్ని నాయకులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఎంఈవో కొండ ఆశన్న, బహుజన ఉపాధ్యాయులు చంద్రశేఖర్, లింగమల్లు యాదవ్, ఉపాసన, స్వప్న, పల్లవి, రాజమణి, నాగేశ్వర్‌రావు, రాజు, సాయినాథ్, రమేశ్, అశోక్, శంకర్, హరికిషన్, నర్సయ్య, సాయిలు, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

స్కూల్‌కు మైక్‌సెట్ వితరణ



వేల్పూర్: మండలంలోని కుకునూర్ ఉన్నత పాఠశాలకు హెచ్‌ఎం హరిచరణ్ బాల్యమిత్రులు పుప్పాల శ్రీనివాస్, బొగడమీది భాస్కర్ రూ.17 వేల విలులైన మైక్‌సెట్, సౌండ్‌సిస్టంను బుధవారం వితరణ చేశారు. సౌండ్ సిస్టమ్‌ను అందజేసిన మిత్రులను హెచ్‌ఎం సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయులు మహేందర్, సాయిలు, శ్రీధర్‌రావు, రవీందర్, మోహన్, కృష్ణ, శ్రీనివాస్, అశోక్, సర్పంచ్ శ్రీరాం లింబాద్రి, వైస్ ఎంపీపీ సురేశ్, ఎస్ఎంసీ చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా మత్తయ్య



రుద్రూర్: పోతంగల్ మండలం హంగార్గ గ్రామానికి చెందిన మక్కయ్య భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యుడిగా నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం నియామకపత్రాన్ని రాష్ట్ర పార్టీ కార్యాలయంలో మక్కయ్యకు నాయకులు అందజేశారు. పిట్ల వెంకటి, సంజీవ్‌కుమార్, గంగయ్యఅప్ప తదితరులు పాల్గొన్నారు.

ప్రహరీ నిర్మించాలని వినతి

నవీపేట: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రి చుట్టూ ప్రహరీ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఎంపీపీ సంగెం శ్రీనివాస్ జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతును కోరారు. ఈ మేరకు బుధవారం కలెక్టర్‌ను కలిసి విన్నవించారు. ప్రహరీ లేకపోవడంతో ఆస్పత్రి స్థలం కబ్జాకు గురవుతున్నదన్నారు. విలువైన ప్రభుత్వ ఆస్తిని కాపాడాలని కోరారు.

రెంజర్లలో వికసిత్ భారత్

బాల్కొండ: ముప్కాల్ మండలం రెంజర్లలో వికసిత్ భారత్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ పథకాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీఎం ప్రసాద్‌రావు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, హెచ్‌ఎం రవి, మహిళాసమాఖ్య సభ్యులు, సీఏలు, సీసీలు తదితరులు పాల్గొన్నారు.



నిజాంషుగర్స్‌ను తెరిపించాలి

బోధన్ టౌన్: ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం బోధన్, సారంగాపూర్ చక్కెర ఫ్యాక్టరీలను తెరిపించి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి రమేశ్‌బాబు డిమాండ్ చేశారు. పట్టణంలో బుధవారం స్థానిక నాయకులతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. గత ప్రభుత్వాలు నిజాంషుగర్స్‌ను నిర్లక్ష్యం చేశాయని విమర్శించారు. బోధన్ షుగర్ ఫ్యాక్టరీ మూతపడి ఏళ్ల గడుతస్తున్నా.. వేతనాలు చెల్లించక పోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారని, చాలామంది ప్రాణాలు కోల్పోయారన్నారు. లేఆఫ్ ఎత్తివేసి షుగర్ ఫ్యాక్టరీని తెరపించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. సమావేశంలో నాయకులు గంగాధర్ అప్ప, శంకర్‌గౌడ్, యేశాల గంగాధర్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి రమేశ్

క్యాలెండర్ల ఆవిష్కరణ


పీఆర్టీయూ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న జిల్లా అధ్యక్షుడు మోహన్‌రెడ్డి

కమ్మర్‌పల్లి: మండలంలోని చౌట్‌పల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో పీఆర్టీయూ నూతన సంవత్సర క్యాలెండర్‌ను జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పొద్దుటూరి మోహన్‌రెడ్డి, వెంకటేశ్వర్‌గౌడ్ ఆవిష్కరించారు. మండల అధ్యక్షుడు చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి అంజాద్ సుల్తాన్, నాయకులు రాజేశ్వర్‌గౌడ్, బాలరాజు, శ్రీనివాసమూర్తి, రాధాకిషన్, గణేశ్ తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్) రూపొందించిన క్యాలెండర్‌ను ఎంఈవో ఆంథ్రయ్య ఆవిష్కరించారు. తపస్ మండలాధ్యక్షుడు సల్లూరి కిషన్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి రమేశ్ తదితరులు పాల్గొన్నారు.


తపస్ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంఈవో ఆంథ్రయ్య

తేజో నిలయంలో అన్నదానం


అన్నదానం చేస్తున్న మార గంగారెడ్డి

పెర్కిట్(ఆర్మూర్): తపస్వీ తేజో నిలయంలో రోటరీ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ ఆధ్వర్యంలో రోటరీ మాజీ అధ్యక్షుడు, తెలంగాణ మార్క్‌ఫెడ్ చైర్మన్ మార గంగారెడ్డి బుధవారం అన్నదానం చేశారు. ఈ సందర్భంగా మార గంగారెడ్డి మాట్లాడుతూ.. తపస్వీ తేజో నిలయంలో ఆశ్రయం పొందుతున్న విద్యార్థులకు తమవంతు సేవలు ఎల్లప్పుడూ అందిస్తామన్నారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు పట్వారి గోపీకృష్ణ, పట్వారి తులసికుమార్, సభ్యులు శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

సినిమాలు తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్(ఆర్మూర్)

స్క్రీన్-1 – బద్మాష్ గాళ్లకు..(తెలుగు) -12.25
హాయ్‌నాన్న(తెలుగు)- 3.15
ఉమాపతి(తెలుగు)- 7.00, డంకీ (హిందీ)- 10.30
స్క్రీన్-2 – సలార్ (తెలుగు)- 11.00, 2.35, 6.10, 9.45
స్క్రీన్-3 – డెవిల్(తెలుగు) – 12.00, 3.10, 6.20, 9.30
స్క్రీన్-4 – సలార్ (తెలుగు) – 12.15, బబుల్‌గమ్ – 3.50, 7.00, సలార్ (తెలుగు) : 10:10